క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



మాట్లాడుతున్న డాక్టర్ శేషిరెడ్డి

ఎటపాక: వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామాల్లోని ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గౌరీదేవిపేట పీహెచ్‌సీ వైద్యుడు టి.వి. శేషిరెడ్డి చెప్పారు. ఆశ కార్యకర్తలు,వైద్య సిబ్బందితో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటి వద్ద పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలను చైతన్య పర్చాలని,విష జ్వరాలు బారిన పడిన వారిని వెంటనే ఆస్పత్రిలో చేర్చి వైద్యం అందించాలని తెలిపారు. హెచ్‌వీలు వాణి,లక్ష్మి పాల్గొన్నారు.

కోయభాష దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహించాలి

చింతూరు: కోయభాష దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు కోరారు. ఈనెల 21 కోయభాష దినోత్సవం సందర్భంగా మండలంలోని చిడుమూరు మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం వారు కోయభాషపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎనిమిదవ షెడ్యూల్ ప్రకారం కోయభాషను జాతీయ భాషగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంజా బాలు, గడిగి ముత్తయ్య, సవలం లక్ష్మణ్, నారాయణ, రాజు, దూలయ్య పాల్గొన్నారు.

ఇల్లు దగ్ధం



దగ్ధమైన ఇంటిని పరిశీలిస్తున్న బత్తుల సత్యనారాయణ

అడ్డతీగల: మండలంలోని రాయపల్లి పంచాయతీ వెదుళ్లకొండలో సోమవారం మడకం మల్లీశ్వరి అనే మహిళకు చెందిన తాటాకు ఇల్లు దగ్ధమైంది. సుమారు రూ.3 లక్షల ఆస్తినష్టం సంభవించినట్టు స్థానికులు తెలిపారు. బాధితురాలికి రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ,రాయపల్లి ఎంపీటీసీ మడకం సత్యనారాయణ,సర్పంచ్ చెదల విశ్వనాథం తదితరులు ఆర్థికసాయం చేశారు.

దివంగత మాజీ ఎమ్మెల్యే ఎంవీవీకి నివాళి



ఎంవీవీకి నివాళులర్పిస్తున్న సర్పంచ్‌లు, ఎం.వి.వి.ఎస్.ప్రసాద్

కొయ్యూరు: దివంగత చింతపల్లి మాజీ ఎమ్మెల్యే ఎంవీవీ సత్యనారాయణ 16వ వర్ధంతిని మంగళవారం కొయ్యూరులో ఆయన స్వగృహం వద్ద నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తనయుడు ఎం.వి.వి.ఎస్. ప్రసాద్ పేదలకు చీరలు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకటలక్ష్మి, మాకాడ బాలరాజు, పీటా సింహాద్రి, ఎం.అప్పలరాజు, మేడిబోయిన చిన్న, చెన్నారెడ్డి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఏవోకు వినతి



ఐటీడీఏ ఏవోకు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు

చింతూరు: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం చింతూరులో ఆశావర్కర్లు ఆందోళన చేశారు. అనంతరం వారు ఐటీడీఏ ఏవో రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పల్లపు వెంకట్, కొమరం పెంటయ్య, పూనెం సత్యన్నారాయణ, రవ్వ వీరమ్మ, లక్ష్మణ్, దిలీప్, దారేశ్వరి, ముత్తమ్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

ప్రతి గడపలో సంతోషం



లబ్ధిదారునికి బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పెదబయలులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



తాటివాడలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు: సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి గడపలోనూ సంతోషాలు వెల్లివిరుస్తున్నాయి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తెలిపారు. బాలారం,పాత బాలారం,మల్లవరాలలో మంగళవారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి, 380 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని చెప్పారు. గత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత ప్రభుత్వ పాలనకు మధ్య వ్యత్యాసాన్ని చూడాలని ఆమె కోరారు. చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన 600 హామీలను మాఫీ చేసి, ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు వెన్నుపోటు పొడిచారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు,మండల కన్వీనర్ బండి సుధాకర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి మునిలినాయుడు, మండల ఉపాధ్యక్షుడు అప్పన వెంకటరమణ, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి దోని బాబ్జీ, సీనియర్ నాయకుడు గాడి సత్యనారాయణ, కంఠారం ఉప సర్పంచ్ వనంబాబు,స్థానిక నాయకులు వెంకన్నతాత,బుజ్జి, గోవింద్,నాగయమ్మ, గోపి,రవికుమార్,శేఖర్, రామరాజు,కూడా రాజు,గజ్జయ్యదొర పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

పెదబయలు: పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. పెదబయలు మండలం మారుమూల లింగేటి పంచాయతీ లింగేటి, బూరుగువీధి,వనకొత్తూరు, మగ్గంవీధి,కరకవీధి, డబ్బువీధి,జె.పెదబయలు గ్రామాల్లో జోరు వానలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. 452 గడపలకు ఎమ్మెల్యే వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హత కలిగిన అందరికీ పథకాలు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అధికప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపారు.ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ,జెడ్పీటీసీ కూడ బొంజుబాబు,మాజీ ఎంపీపీ సల్లంగి ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ కృష్ణారావు, సర్పంచ్‌లు కాసులమ్మ,లక్ష్మీపతి, మాజీ సర్పంచ్‌లు అమిడేలు ప్రసాద్ నాయుడు,అప్పన్న, ఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే ధనలక్ష్మి

రంపచోడవరం: సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. రంపచోడవరం మండలం తాటివాడ పంచాయతీలో తాటివాడ, బూరుగుబంద, గోగుమిల్లి గ్రామాల్లో ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు.

అనంతరం ఆమె మాట్లాడతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు కొమ్మిశెట్టి బాలకృష్ణ, పండా కుమారి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

అంతర పంటగా రాగుల సాగుతో అదనపు ఆదాయం



పంటలను పరిశీలిస్తున్న వెంకటరావు, ప్రసాద్

జి.మాడుగుల: అంతర పంటగా రాగులు సాగుతో రైతులకు అదనంగా ఆదాయం లభిస్తుందని ప్రకృతి వ్యవసాయం మండల ఇన్‌చార్జి జె.వెంకటరావు,ఎం.నిట్టాపుట్టు ఇన్‌చార్జి ఎం.ప్రసాద్ తెలిపారు.కోరాపల్లి పంచాయతీలోని పలు గ్రామాల్లో మంగళవారం వారు క్షేత్ర పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కజొన్న, కంది, పసుపు, అలసందలు, బొబ్బర్లు, ఆకుకూరలు, కూరగాయల సాగుచేయడం వల్ల భూసారం, పెంపొందించవచ్చని చెప్పారు. రైతులందరూ ఒకే పంట కాకుండా బహుళ పంటలు, అంతర పంటలు వేయాలని సూచించారు.

పాఠశాల తనిఖీ



వంటకాలను రుచి చూస్తున్న తహసీల్దార్

ఎటపాక: ముమ్మిడివరం ప్రాథమిక పాఠశాలను మంగళవారం తహసీల్దార్ వేణుగోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి, నాణ్యత లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని ఉపాధ్యాయుడిని ఆదేశించారు.తహసీల్దార్ వెంట పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి ఆకుల వెంకట రామారావు,గుండి కోటేశ్వరరావు ఉన్నారు.

రెండు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ పృథ్వీషా

గూడెంకొత్తవీధి: సీజనల్ వ్యాధుల పట్ల గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ పృథ్వీషా అన్నారు. మండలంలో లవవరోపేట పంచాయతీ పరిధిలో నెరలబంద,గరికబంద గ్రామాల్లో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోరువెచ్చని నీటిని తాగడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంవో శ్రీనివాస్‌రావు,హెల్త్ ఎడ్యుకేటర్ దేవమానియా,హెచ్‌వీ జీవన్‌జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు కృషి



మాట్లాడుతున్న కేవీకే కోఆర్డినేటర్ లలితాకామేశ్వరి

రంపచోడవరం: ఏజెన్సీలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం కృషి చేస్తోందని కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ లలితాకామేశ్వరి తెలిపారు. పందిరిమామిడి కేవీకేలో మంగళవారం గురుమామిడి గ్రామానికి చెందిన 50 మంది గిరిజన రైతులకు బయోఫోర్టిఫైడ్ సజ్జ విత్తనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బయోఫోర్టిఫైడ్ రకంలో జింక్, ఐరన్ అధికంగా ఉంటుందన్నారు. వంద పనస మొక్కలను రైతులకు అందజేశారు. కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్. చిరంజీవి, లయ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడిగా లక్ష్మణ్



దేవీపట్నం: వైఎస్సార్‌సీపీ దేవీపట్నం మండల యూత్ అధ్యక్షుడిగా కోసు లక్ష్మణ్‌ను నియమించినట్టు రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి తెలిపారు. ఇందుకూరు సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న లక్ష్మణ్‌ను పార్టీ అధిష్టానం ఆమోదంతో ఎంపిక చేసినట్టు తెలిపారు. మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడిగా చురుగ్గా పనిచేస్తున్న లక్ష్మణ్ సేవలను గుర్తించి ఈ పదవికి ఎంపిక చేసినట్టు చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ పార్టీ మరింతగా బలోపేతం చేసేందుకు కృషిచేస్తానని ఈ సందర్భంగా లక్ష్మణ్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.లక్ష్మణ్ నియామకం పట్ల ఎంపీపీ కుంజం మురళి, జెడ్పీటీసీ సభ్యురాలు శిరశం సత్యవేణి వైఎస్సార్‌సీపీ నాయకులు కందుల బాబ్జి, కట్టా సత్యనారాయణ, గారపాటి మురళీకృష్ణ, శిరశం పెద్దబ్బాయిదొర హర్షం వ్యక్తం చేశారు.

పొగాకు వినియోగంతో ముప్పు



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డాక్టర్ ఇందిరా

రంపచోడవరం: పొగాకు వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని రంపచోడవరం ఏరియా ఆస్పత్రి సీఎస్ఆర్ఎంవో డాక్టర్ ఇందిరా అన్నారు. పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలపై స్థానిక బాలుర వసతి గృహం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. సిగరెట్లు కాల్చడం వల్ల క్యాన్సర్ బారిన పడే ప్రమాదముందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్, కౌన్సిలర్ వాసు పాల్గొన్నారు.

సకాలంలో ఉపాధి పనులు పూర్తి



మాట్లాడుతున్న ఎంపీడీవో ఆశాజ్యోతి

చింతపల్లిరూరల్: ఉపాధి పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో ఆశాజ్యోతి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వీఆర్‌పీలతో ఆమె సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో నిర్దేశించిన ఉపాధి పనుల లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలన్నారు.జాబ్‌కార్డులు ఉన్నవారికి 100 రోజుల పనిదినాలు కల్పించాలని సూచించారు. జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలని తెలిపారు. పనులు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

రంపచోడవరం: సబ్సిడీపై అందజేస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గిరిజన మిత్ర ఫౌండేషన్, రైతు ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ డాక్టర్ ఎం. ఉదయ్‌శ్రీనివాస్ అన్నారు. రంపచోడవరంలో మంగళవారం రైతులకు సబ్సిడీపై పవర్ వీడర్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజన రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

ప్రతి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఎటపాక: ఏజెన్సీ ప్రాంతాన్ని ప్రత్యేకంగా గుర్తించి ప్రతి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు పూసం శ్రీను కోరారు.మంగళవారం ఎటపాకలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసమావేశంలో మండల అధ్యక్షుడు కాక రాజు,పాయం ప్రసాద్,రామకృష్ణ,అనిల్,కిరణ్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

దుంబ్రిగుడ: జగనన్న సురక్ష కార్యక్రమంతో సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎంపీపీ బాక ఈశ్వరి తెలిపారు. తూటంగి,కొర్రా పంచాయతీల్లో మంగళవారం తహసీల్దార్ నాగమ్మ,ఎంపీడీవో ఉషారాణి ఆధ్వర్యంలో వేర్వేరుగా జగనన్న సురక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వలంటీర్ల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కుల,ఆదాయ ధ్రువీకరణపత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ చట్టారి జానకమ్మ, వైఎస్సార్‌సీపీ మండల మహిళ అధ్యక్షురాలు శాంతి, గ్రామసచివాలయ కన్వీనర్ గణపతి, సర్పంచ్ హరి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాక సింహాచలం మల్లేష్, దళపతి, వీవోపీఆర్‌డీ విజయకుమార్ పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలోని ఎల్లవరం సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఎల్లవరం,మట్లపాడు పంచాయతీల్లో 93 మందికి కులధ్రువీకరణ, 79 మందికి ఆదాయ ధ్రువీకరణపత్రాలు అందజేసినట్టు తహసీల్దార్ తాతారావు చెప్పారు.మండల జేసీఎస్ కన్వీనర్ నక్కా మోహన్,మట్లపాడు,ఎల్లవరం సర్పంచ్‌లు మిర్తివాడ అచ్చియ్యమ్మ,బెన్నోజి సూకరత్నంపాల్గొన్నారు.

ఎటపాక: గౌరీదేవిపేట,గొమ్ముకొత్తగూడెం గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గౌరీదేవిపేటలో 185 మందికి,గొమ్ముకొత్తగూడెంలో 200 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, సూపరింటెండెంట్ విజయలక్ష్మి, గొమ్ముకొత్తగూడెం సర్పంచ్ పండా కామేశ్వరరావు,ఎంపీటీసీ దేవి, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జ్ ఆకుల వెంకటరామారావు, వీఆర్వో కన్నమ్మ,కార్యదర్శి వెంకటేశ్వర్లు,కన్వీనర్లు కోడూరి నవీన్,జంగాల సాయిబాబు,దారా రమేష్,కుచ్చలపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: సమస్యల సత్వర పరిష్కారమే జగనన్న సురక్ష లక్ష్యమని జెడ్పీటీసీ గుజ్జా విజయ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్ అన్నారు. జగ్గవరం సచివాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈకార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారం పార్వతి, మేరుకులం రాష్ట్రడైరెక్టర్ దీకొండ గంగాధర్, తహసీల్దార్ కె.అనసూయ, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, సొసైటీ అధ్యక్షుడు నోముల కొండలరావు, మాజీ వైఎస్ఎంపీపీ గుజ్జాబాబు, కార్యదర్శి సురేష్, విఆర్వో పీవెంకన్న, సిబ్బంది, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ టౌన్: జగనన్న సురక్షతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని తహసీల్దార్ వేణుగోపాలరావు అన్నారు. మండలంలోని మాదల, బొండాం సచివాలయాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీటీ దొన్ను మాట్లాడుతూ మాదల సచివాలయంలో 250, బొండాం సచివాలయం పరిధిలో 277 ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు శ్రీనివాసరావు, దురియా భాస్కరరావు, ఎంపీడీవో నగేష్, ఏపీవో జగదీశ్వరరావు, వెలుగు సీసీ కామరాజు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యస్థాపనే లక్ష్యంగా సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైస్ఎంపీపీ సిరగం భాగ్యవతి అన్నారు.మండలంలోని వనుగుమ్మ గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైస్ఎంపీపీ భాగ్యవతి,సర్పంచ్‌లు కిరసాని మిల్కి,దనియా,వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్ తదితరులు 155 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.జర్జుల పంచాయతీ కేంద్రంలో కూడా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, సర్పంచ్ పార్తిమ్మ,ఎంపీటీసీ విజయలక్ష్మి,తహసీల్దార్ నర్సమ్మ,మండల కన్వీనర్ కొండలరావు,వలంటీర్ల సంఘం మండల అధ్యక్షులు దేవా, వైఎస్సార్‌సీపీ మండల నేతలు జగబందు,పద్మరావు,దాసు, రాంప్రసాద్,అర్జున్,తిరుపతి పాల్గొన్నారు.

జి.మాడుగుల: అర్హులందరికీ లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని మండల ప్రత్యేక అధికారి, డీపీఆర్వో గోవిందరాజులు,ఎంపీడీవో చంద్రశేఖరరావు, తహసీల్దార్ అప్పలస్వామి తెలిపారు.మండలంలో జి.మాడుగుల-2(సాడేక్), కె.కోడాపల్లి సచివాలయాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి తద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. కె.కోడాపల్లి, జి.మాడుగుల-2 సచివాలయాల పరిధిలో 1749 ధ్రువీకరణపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ సర్పంచ్‌లు కిముడు రాంబాబు, చిలకమ్మ, సీదరి కొండబాబు, ఎంపీటీసీలు గబ్బాడి సన్యాసిదొర, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండం నాయుడు,సీడీపీవో సువర్ణకుమారి, డీటీ మోహన్‌రావు,జగనన్న సురక్ష మండల ఇన్‌ఛార్జీ ఎల్.కళ్యాణం, వైఎస్సార్‌సీపీ నాయకులు గంగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

మోతుగూడెం: మోతుగూడెంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ధ్రువీకరణపత్రాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో చింతూరు ఎంపీడీవో వెంకటరత్నం, సర్పంచ్ అకేటి సీత, ఉపసర్పంచ్ మీనా సుజాత , వార్డు సభ్యులు మల్లూరి రమాదేవి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



కులధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ బాక ఈశ్వరి,జెడ్పీటీసీ జానకమ్మ,అధికారులు



ఎల్లవరంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



గౌరీదేవిపేటలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న తహసీల్దార్



జగ్గవరంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న నాయకులు,అధికారులు



మాదలలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న తహసీల్దార్ వేణుగోపాలరావు



వనుగుమ్మలో సర్టిఫికెట్ అందిస్తున్న వైస్ ఎంపీపీ భాగ్యవతి



జి.మాడుగులలో ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న డీపీఆర్వో గోవిందరాజులు, తహసీల్దార్ అప్పలస్వామి

పత్తిసాగుపై శిక్షణ తరగతులు



పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయ సిబ్బంది

చింతూరు: పత్తి పంట సాగులో క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై 14 వారాల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని కాటుకపల్లిలో మంగళవారం నిర్వహించిన పొలంబడిలో ఆయన మాట్లాడుతూ పత్తిపంటపై క్షేత్రస్థాయిలో ప్రయోగ పరిశీలన నిర్వహించనున్న చెప్పారు. ఈ సందర్భంగా వంద శాతం రాయితీపై ఇస్తున్న కంది విత్తనాలను రైతులకు పంపిణీ చేయడంతో పాటు వాటిని పొలంగట్లపై నాటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సవలం సవలం సత్తిబాబు, వ్యవసాయశాఖ సిబ్బంది వినోద్, రవి, చందు పాల్గొన్నారు.